ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 16.02.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఇండియా-AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. పలువురు ప్రపంచ నాయకులు - భారత్ కు రావడం ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సహకార మంత్రుల ఉన్నత స్థాయి సమావేశం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన రేపు గుజరాత్‌లో జరగనుంది.

3. బయో ఆసియా 2026 సదస్సు రేపు హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది.

4. ఐసిసి టి20 ప్రపంచ కప్‌లో భాగంగా కొలంబోలో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత్ - పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, సూపర్ ఎయిట్ కు అర్హత సాధించింది.

-------------------------

**DAY INDIA - AI IMPACT SUMMIT**

ఇండియా-AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఐదు రోజుల ఈ సమ్మిట్ గ్లోబల్ సౌత్‌లో నిర్వహించబడుతున్న మొట్టమొదటి అంతర్జాతీయ AI సదస్సు. ఇది ప్రపంచ AI సహకారంలో భారతదేశాన్ని కన్వీనర్, భాగస్వామిగా ఉంచుతుంది. భాగస్వామ్య ప్రమాణాలు, సహకార చట్రాలు, ప్రజా శ్రేయస్సు కోసం వీలైన పరిష్కారాలు చూపిస్తుంది. వందకు పైగా దేశాలను ఈ సదస్సుకు ఆహ్వానించారు. రెండు లక్షల మందికి పైగా ప్రజలు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు.

20 దేశాల నుండి ప్రపంచ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. వారిలో - ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా, స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్, స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పర్మెలిన్, నెదర్లాండ్స్ ప్రధాన మంత్రి డిక్ స్కూఫ్, యుఎఇ అబుదాబి క్రౌన్ ప్రిన్స్ - షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, మారిషస్ ప్రధాన మంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గూలం, శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయక, సీషెల్స్ ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిళ్లే, భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గే ఉన్నారు. బొలీవియా, క్రొయేషియా, ఎస్టోనియా, ఫిన్లాండ్, గ్రీస్, గయానా, కజకిస్తాన్, లీచెటెన్‌స్టెయిన్, సెర్బియా, స్లోవేకియా నాయకులు కూడా ఈ సదస్సులో పాల్గొంటారు. 45 కి పైగా దేశాల నుండి మంత్రిత్వ స్థాయి ప్రతినిధుల బృందం ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటుంది. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శితో  పాటు పలు అంతర్జాతీయ సంస్థల నుండి ఉన్నతాధికారులు కూడా చర్చలలో పాల్గొంటారు.

**NSD**

-----------------------

**DAY PM - AI SUMMIT**

భారత్ లో జరుగుతున్న AI ఇంపాక్ట్ సదస్సుకు హాజరయ్యేందుకు ప్రపంచ నాయకులు భారత్ కు రావడం ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు, పరిశోధకులు, సాంకేతిక ఔత్సాహికులకు సాధర స్వాగతం పలికారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ అభివృద్ధికి ముఖ్యమైన సహకారాన్ని అందిస్తుందని ఈ సందర్భం రుజువు చేస్తుందని మోదీ పునరుద్ఘాటించారు. అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం అనే ఈ సదస్సు ఇతివృత్తం - మానవ పురోగతి కోసం - కృత్రిమ మేధస్సును దేశాలు ఉపయోగించుకోవడాన్ని ఈ సదస్సు ప్రతిబింబిస్తుందని కూడా మోదీ చెప్పారు.

**NSD**

-----------------------

**PM INTERVIEW-PTI**

రాబోయే దశాబ్దానికి నిర్మాణాత్మక సంస్కరణలు, సవివరమైన ఆవిష్కరణలు, సరళమైన పాలన అనే మూడు ప్రాధాన్యత అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "సంస్కరణ ఎక్స్ ప్రెస్"లో పొందుపరిచారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మోదీ.... ఈ సంస్కరణలు సామాన్య ప్రజలకు ఎంతగానే ప్రయోజనం చేకూరుస్తాయని చెప్పారు.

ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ – భారత్ - అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే ఆకాంక్షను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా దశాబ్దపు రక్షణ సంస్కరణల ప్రయోజనాలు - స్పష్టంగా కనిపించాయని, భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రపంచంలో పెరుగుతున్న వాస్తవ అవసరాలకు, అనుగుణంగా భారత్ తన రక్షణ రంగాన్ని ఆధునీకరించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో రక్షణ రంగానికి 7.85 లక్షల కోట్ల రూపాయల కేటాయించారని, ఇది మునుపటి బడ్జెట్ కంటే 15 శాతం ఎక్కువని మోదీ తెలిపారు.

**NSD**

------------------------

**AMIT SHAH-COOPERATION MINISTERS**

అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సహకార మంత్రుల ఉన్నత స్థాయి సమావేశం 'మంథన్ బైఠక్' కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన రేపు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరుగుతుంది. రెండు లక్షల కొత్త సహకార సంఘాల స్థాపనతో సహ్, సహకార రంగంలో కీలక సంస్కరణలు, విస్తరణ ప్రణాళికలను ఈ సమావేశంలో సమీక్షిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న సహకార మంత్రులు, ప్రధాన కార్యదర్శులు, అదనపు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు వంటి ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరవుతారని భావిస్తున్నారు. సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన ప్రధాన కార్యక్రమాల పురోగతిని ఈ సమావేశంలో సమీక్షిస్తారు. ఈ రంగానికి సమన్వయంతో కూడిన ప్రణాళికపై చర్చిస్తారు. ఎగుమతులకు మద్దతు ఇవ్వడం, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, నాణ్యమైన విత్తనాల సరఫరాను క్రమబద్ధీకరించడం

లక్ష్యంగా కొత్తగా సృష్టించబడిన మూడు జాతీయ స్థాయి సహకార సంస్థలలో రాష్ట్రాల భాగస్వామ్యాన్ని కూడా ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

**NSD**

------------------------

**BIOASIA 2026-HYDERABAD**

ఆసియాలో అగ్రగామి లైఫ్ సైన్సెస్, హెల్త్-టెక్ ఫోరమ్ - బయోఆసియా 2026 సదస్సు - రేపు హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా 4 వేల మందికి పైగా ప్రతినిధులు, 500 కి పైగా కంపెనీలు ఈ సదస్సులో పాల్గొంటాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ సదస్సులో ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, మెడ్‌టెక్, డిజిటల్ హెల్త్, అత్యాధునిక ఉత్పాదక రంగాలలోని 175 పైగా ఎగ్జిబిటర్లతో ప్రదర్శన కూడా నిర్వహిస్తారు.

**NSD**

------------------------

**AMIT SHAH – DELHI POLICE**

ఢిల్లీ పోలీసుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హోంమంత్రి అమిత్ షా ఈరోజు శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది - అచంచలమైన అంకితభావంతో ప్రజలకు సేవ చేయడంలో, భద్రత కల్పించడంలో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను పాటిస్తున్నారని సామాజిక మాధ్యమ పోస్టులో అమిత్ షా పేర్కొన్నారు. విధి నిర్వహణలో త్యాగం చేసిన అమరవీరులకు అమిత్ షా నివాళులు అర్పించారు.

**NSD**

------------------------

**SITHARAMAN MUNICH**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జర్మనీలోని మ్యూనిచ్‌లో APM టెర్మినల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కీత్ స్వెండ్‌సెన్‌ను కలిశారు. ఇటీవల ముగిసిన భారత్, EU స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రయోజనాలను సమావేశంలో ఇరుపక్షాలు చర్చించాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్ లో EU కంపెనీలకు ఉన్న సానుకూల, దీర్ఘకాలిక సంబంధాల గురించి స్వెండ్‌సెన్ మాట్లాడుతూ.. కీలక పెట్టుబడులు, భాగస్వామ్యాలను మరింత విస్తరించాలని తెలియజేశారు.

**NSD**

-----------------------

**PM - FRENCH PREZ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ముంబైలో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో సమావేశమవుతారు. ఈ సమావేశంలో ఇద్దరు నాయకులు భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు. ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అభిప్రాయాలు పంచుకుంటారు. AI ఇంపాక్ట్ సదస్సులో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు మాక్రాన్ రేపటి నుండి మూడు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు. దీంతో మాక్రాన్ భారతదేశానికి రావడం ఇది నాల్గవసారి. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడంపై వారు దృష్టిని కేంద్రీకరిస్తారు. సాయంత్రం, ఇద్దరు నాయకులు భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణ సంవత్సరం 2026ని ప్రారంభిస్తారు. రెండు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులు, ఆవిష్కర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

**NSD**

-----------------------

**CRICKET - T20 WORLD CUP**

ఐసిసి టి20 ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత్ - పాకిస్థాన్‌పై 61 పరుగుల తేడాతో గెలుపొంది, సూపర్ ఎయిట్‌కు అర్హత సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు

కోల్పోయి 175 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 77 పరుగులు చేయగా, సూర్యకుమార్ యాదవ్ 32 పరుగులు చేశాడు. 176 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌట్ అయింది.

కాగా ఈరోజు మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్ - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్  మధ్య జరుగుతోంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఈ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే గ్రూప్ 'సి' మ్యాచ్‌లో ఇంగ్లాండ్, ఇటలీ జట్లు తలపడుతాయి. పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో  రాత్రి 7 గంటలకు జరిగే మ్యాచ్ లో ఆస్ట్రేలియా, శ్రీలంక జట్లు ఆడుతాయి.

**NSD**

**-----------------------**

Home Minister Amit Shah today extended the greetings on the Raising Day of Delhi Police. In a social media post, Mr Shah said that with unwavering dedication the personnel have set exemplary standards in serving and securing the people. Hre also paid tributes to the martyrs who made the supreme sacrifice in the line of duty.

**<><><>**

In the ICC Men's T20 World Cup, India defeated Pakistan by 61 runs in a Group A clash at Colombo’s R Premadasa Stadium last night and becomes second team to qualify for Super Eight. Chasing the target of 176 runs, Pakistan were all out for 114 in 18 overs.

Today, in the first match, Afghanistan will take on United Arab Emirates in the Group 'D' clash at Arun Jaitley Stadium in Delhi at 11 AM.

In a Group 'C' clash, England will face Italy at Eden Gardens in Kolkata at 3 this afternoon.

**SJ** **MP-I** **16.02.2026**

**SITHARAMAN MUNICH**

Union Minister for Finance and Corporate Affairs Nirmala Sitharaman met Chief Executive Officer of APM Terminals Keith Svendsen in Munich, Germany. In a social media post the Ministry of Finance said that during the meeting both the sides discussed the advantages of the recently concluded India EU- Free Trade Agreement. It added that Mr Svendsen spoke about the positive and long-standing relationship of his company with India and mentioned about key investments and partnerships with India across its maritime ecosystem. He also conveyed the intention to continue expanding this association across India.

Mr Svendsen further appreciated India reform initiatives over the years, especially, De Regulation and Ease of Doing Business. On the occasion, the CEO also mentioned about the key announcements made in the Union Budget 2026-27 including the one related to container manufacturing.

**<><>SAMARTH/0745 HRS**

**GAURAV DP-I 16.02.2026**

**DAY INDIA - AI IMPACT SUMMIT**

The India-AI Impact Summit 2026 is underway in New Delhi. The five day Summit is the first-ever global AI summit to be hosted in the Global South. The Summit will strengthen India's role as a key platform for shaping the global AI agenda. It also positions India as a convenor and partner in global AI cooperation, supporting shared standards, collaborative frameworks, and scalable solutions for public good. Over a hundred countries have been invited to the Summit and more than two lakh people have registered online.

World leaders from twenty nations are scheduled to attend the event. They include President of France, Emmanuel Macron, Brazil President Luiz Inácio Lula da Silva, President of Spain, Pedro Sánchez Pérez-Castejón, President of Switzerland, Guy Parmelin, Netherlands Prime Minister Dick Schoof, UAE's Crown Prince of Abu Dhabi, Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan, Prime Minister of Mauritius Dr Navinchandra Ramgoolam, Sri Lanka President Anura Kumara Disanayaka, Vice President of

Seychelles, Sebastien Pillay and Bhutanese Prime Minister Tshering Tobgay.

External Affairs Ministry said that leaders from Bolivia, Croatia, Estonia, Finland, Greece, Guyana, Kazakhstan, Liechtenstein, Serbia, and Slovakia, are also set to participate in the Summit. Ministerial delegations from over 45 countries would be participating in the Summit. The UN Secretary General and Senior Officials from several International Organizations will also join the deliberations.

The India-AI Impact Summit 2026 is guided by three foundational pillars, or Sutras, which articulate the core principles guiding global cooperation on AI. These are - People, Planet and Progress. The Summit's deliberations are organised through Chakras or Working Groups structured around seven interconnected thematic areas. The seven Chakras include Human Capital, Inclusion for Social Empowerment, Safe and Trusted AI, Science, Resilience, Innovation, and Efficiency, Democratizing AI Resources and AI for Economic Development and Social Good.

**<><>ANKIT/DIPENDRA/0950 HRS**

**GAURAV** **DP-I**

**16.02.2026**

**PM - FRENCH PREZ**

Prime Minister Narendra Modi will meet French President Emmanuel Macron in Mumbai tomorrow. During the meeting the two leaders will review progress made in India-France Strategic Partnership and exchange views on issues of regional and global importance. Mr Macron will be on a three day official visit to India from tomorrow at the invitation of Prime Minister Narendra Modi to participate in the AI Impact Summit. This will be President Macron's fourth visit to India and his first visit to Mumbai. Their discussions will focus on cementing the strategic partnership and further diversifying it into new and emerging areas. In the evening, the two leaders will inaugurate the India-France Year of Innovation 2026 and address a gathering of business leaders, start-ups, researchers, and other innovators from both countries.

**<><>DIPENDRA/0934 HRS**

**GAURAV** **DP-I**

16.02.2026

**DAY PM - AI SUMMIT**

Prime Minister Narendra Modi today said that it is a matter of immense pride for the countrymen that people from all over the world are coming to India for the India AI Impact Summit. In a social media post, Mr Modi extended warm welcome to world leaders, industry leaders, innovators, policymakers, researchers and tech enthusiasts from across the world for the Summit. Mr Modi emphasized that the occasion is proof that the country is progressing rapidly in the field of science and technology, making an important contribution to global development. The Prime Minister added that the occasion also shows the capability of the country's youth. He also highlighted that the Summit's theme of Sarvajana Hitaya, Sarvajana Sukhaya or welfare for all, happiness for all, reflects countries shared commitment to harnessing Artificial Intelligence for human-centric progress.

**<><>ANKIT/SAMARTH/0916 HRS**

**SJ::SWATI MP-I 16.02.2026**

**BIOASIA 2026-HYDERABAD**

BioAsia 2026, Asia's premier life sciences and health-tech forum, will begin in Hyderabad on Tuesday with a record surge in participation, drawing over 4,000 delegates and more than 500 companies from across the globe, marking its largest-ever edition to date. The two-day global event, scheduled for February 17-18, will be inaugurated by Telangana Chief Minister A Revanth Reddy at 9:30 am on tuesday. he event is being organised under the leadership of the Chief Minister and Industries Minister D. Sridhar Babu. BioAsia's expansion from 2025 to 2026 reflects its accelerated global relevance and increasing industry engagement. The 2025 edition welcomed approximately 3,000 delegates at the Hyderabad International Convention Centre (HICC) and featured an exhibition footprint of nearly 7,000 square meters. In 2026, BioAsia has scaled significantly, drawing 4,000 delegates and participation from over 500 companies worldwide.

The 2026 edition is anchored around the theme "TechBio Unleashed: AI, Automation & the Biology Revolution." The event will feature a robust industry showcase with 175+ exhibitors across pharmaceuticals, biotechnology, medtech, digital health, and advanced manufacturing.

Leading global companies such as Novartis, Eli Lilly, Thermo Fisher Scientific, Sanofi, MSD and Miltenyi Biotec, along with Indian industry leaders such as Dr. Reddy's Laboratories and Biocon Biologics, will feature prominently at the event.

This edition of BioAsia will also highlight India's emergence as a global TechBio powerhouse and its pivotal role in steering innovations that address some of the world's most pressing health challenges.

**AMIT SHAH-COOPERATION MINISTERS**

A high-level meeting of Cooperation Ministers from all states and union territories will be convened in Gujarat's Gandhinagar on Tuesday to review key reforms and expansion plans in the cooperative sector, including the proposed establishment of two lakh new cooperative societies nationwide, officials said today. The 'Manthan Baithak' will be chaired by the Union Home and Cooperation Minister Amit Shah at the Mahatma Mandir convention centre. Cooperation Ministers from across the country are expected to attend, along with senior officials such as Additional Chief Secretaries, Principal Secretaries and Secretaries. According to officials, the meeting will assess the progress of major initiatives undertaken by the Ministry of Cooperation and facilitate discussions on a coordinated roadmap for the sector. The meeting will consider the participation of states in three newly created national-level cooperative institutions which are intended to support exports, promote organic farming, and streamline the supply of quality seeds.

ANI/0204HRS

**PM INTERVIEW-PTI**

Prime Minister Narendra Modi has listed three priorities for the next decade - more structural reforms, deepening innovation, and simpler governance. In an interview to a news agency, Mr Modi asserted that his government's "Reform Express" is benefitting common citizens in a big

way.

Prime Minister said this year's Union Budget reflects India's yearning to become developed nation. He added that Budget is not a 'now or never' moment born out of compulsion but a 'we are ready' moment born out of preparation and inspiration. He highlighted that the benefits of a decade of defence reforms were evident during Operation Sindoor, asserting that India has to be prepared at all times to deal with security challenges. He stressed that India has a duty to modernise its defence sector in line with current realities as a country that is playing an increasingly important role in the world. Citing the allocation of 7.85 lakh crorerupees to the defence sector in the Union Budget 2026-27, Mr Modi said the outlay is 15 per cent higher than the previous budget. He further stated that it is also the biggest chunk given to any ministry or department.